మన మహతి న్యూస్
TGTEL/26/A0372
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 73 శనివారం, ఏప్రిల్ 11, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన

# ప్రతి గింజ కొనుగోలు

**ఖమ్మం జిల్లా :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో అన్ని వర్గాల వారికి, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అన్న మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంటకు ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని, సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు



పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొన్నామని, ఇకముందు కూడా కొంటామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రజా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు. రైతులు పండించిన పంట నిల్వ ఉంచాలంటే వాటికి గోదాముల అవసరమున్నదని, సొసైటీ ద్వారా వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో రెండు గోదాములు చేగొమ్మలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను రాబోయే కొద్ది రోజుల్లోనే ఇస్తామని, మూడు, నాలుగో విడతలలో కూడా అర్హులైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లులు ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం కట్టిన ఇంటి లెవెల్ కు అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించుకున్న రెండు గోదాములు నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. 2 గోదాములు ప్రారంభించుకోవడంతో రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ జిల్లాలో పెరిగి, జిల్లాలో పండించిన పంటకు స్టోరేజ్ వెసలుబాటు వచ్చిందని, వేరే జిల్లాలపై ఆధారపడకుండా సీజన్ కు ముందు గోదాములు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## డీజీపీ ముందు డిప్యూటీ కమాండర్ కేశాలు సహా

# 42 మంది లొంగుబాటు



**హైదరాబాద్ :** మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ ఎదుట 42 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 11 మంది పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు ఉన్నారు. బెటాలియన్ కమాండర్ సోది కేశాలు లొంగుబాటును పోలీసులు కీలకంగా భావిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను పోలీసులకు సరెండర్ చేశారు. వీటిలో ఏకే47 సహా పలు అధునాతన ఆయుధాలున్నట్లుగా సమాచారం. లొంగిపోయిన వారిలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్ క్యాడర్?కు చెందిన మావోయిస్టులు ఉన్నట్లుగా తెలిసింది. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోలు తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు. మిగిలిన ఐదుగురు కూడా లొంగిపోవాలి : తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఉన్నారని వెల్లడించారు. అధికశాతం మంది ఛత్తీస్?గఢ్? ప్రాంతానికి చెందినవారున్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీలను అందిస్తామని శివధర్? రెడ్డి పేర్కొన్నారు. మొత్తం రూ. 1.93 కోట్లను అందజేస్తున్నామని వివరించారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులను అందజేస్తామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారని శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. మొత్తంగా రాష్ట్రానికి చెందిన వాళ్లు దళంలో ఇంకా ఐదుగురు మిగిలారని వారు కూడా లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త..

# మరోసారి డీఏ పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు) రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026 క్యాలెండర్ సంవత్సరం నుంచి డీఏను 2.1 శాతం పెంచుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఇంతకు ముందు 50.7 శాతంగా ఉన్న డీఏను ఇప్పుడు 52.8 శాతానికి పెంచారు. పెరిగిన ఈ డీఏ జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది. గడిచిన మూడు నెలల డీఏ బకాయిలను సప్లిమెంటరీ బిల్లుల ద్వారా ఒక్కో నెలకు చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా రూ. 2.82 కోట్ల అదనపు భారం పడనుంది. గత ఏడాది జూలై 2025లో కూడా రాష్ట్ర ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచిన విషయం తెలిసిందే. 48.6 శాతం నుంచి 50.7 శాతానికి డీఏను పెంచింది సర్కార్. ప్రస్తుతం మరో 2.1 శాతం పెంపుతో డీఏ 52.8 శాతానికి చేరుకుంది. మే 2024లో ఆర్‌పీఎస్(ఇాా)-2017 అమలు తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ బకాయిలు లేవని అధికారులు స్పష్టం చేశారు. డీఏ పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. డీఏ పెంపుపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్టీసీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మంత్రి పొన్నంఈ సందర్భంగా ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై రీజియన్ మేనేజర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఏకైక పెండింగ్ డీఏను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జనవరి 2026 నుంచి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చిందని... దీంతో సవరించిన



డీఏ వల్ల 52.8 శాతానికి చేరిందన్నారు. జనవరి నుంచి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు భవిష్యత్తులో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం.. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కేంద్రంగా పని చేస్తోందని మంత్రి తెలిపారు. ఆర్టీసీలో కార్మికుల సంక్షేమం కోసం ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్, కారుణ్య నియామకాలు, రిమూవ్ అయిన ఉద్యోగులను త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి నియామకం, కొత్త నియామకాలు, కొత్త బస్సుల కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. తెలంగాణలో లైఫ్ లైన్‌గా ఉన్న ఆర్టీసీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పీఎన్జీ కనెక్షన్ తీసుకుంటే రూ.2,400 సబ్సిడీ



**అమరావతి:** ఇరాన్, ఇజ్రాయెల్ - అమెరికా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి తాత్కాలిక బ్రేక్ పడినా దాని ప్రభావం ఇప్పుడే తగ్గేలా కనిపించడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని రోజులుగా వంట గ్యాస్ సమస్య తలెత్తింది. ఈ మేరకు ఎల్పీజీ గ్యాస్ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పీఎన్జీ కనెక్షన్లు తీసుకునే దీపం-2 పథకం లబ్ధిదారులకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు.' ఆంధ్రప్రదేశ్ పీఎన్జీ సబ్వెన్షన్ స్కీమ్' పేరుతో ఏడాదికి రూ. 2,400 రాయితీ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు సీఎం చంద్రబాబు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో నగదు జమ అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. వినియోగదాలను ఎల్పీజీ నుంచి పీఎన్జీకి ప్రోత్సహించేలా సబ్సిడీ విస్తరించాలని పథక రచన చేశారు.

# ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు

## నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు

**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కార్? ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్? 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోందని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశ



ంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్ ఈనెల

# 12న ఫలితాలను విడుదల

**హైదరాబాద్ :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు ఈ నెల 12వ తేదీన విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం (ఏప్రిల్ 11) నాటికి అంతా సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఇంటర్? బోర్డుకు ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వరకు జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలను బోర్డు ఆదివారం విడుదల చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. అయితే గతంతో పోలిస్తే ఈ సారి అత్యంత వేగంగా బోర్డు ఫలితాలను విడుదల చేయనుంది. ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసే లక్ష్యంతో మార్చి మొదటి వారం నుంచే బోర్డు పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియను సైతం ప్రారంభించి వాల్యుయేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేసింది. దీంతో ఈ నెల 12న ఫలితాలు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఆ ప్రచారం వాస్తవం కాదు : ఇంటర్ ఫలితాలను ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఆలస్యం చేస్తోందంటూ సోషల్? మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని గురువారమే తెలంగాణ ఫ్యాక్ట్? చెక్? విభాగం ఖండించింది.



ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఇంటర్ ఫలితాల? ప్రకటన అనేది నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని వివరించింది. ఇంతకు ముందు ఎప్పుడూ ఏప్రిల్ మొదటి వారంలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయలేదన్న విషయాన్ని గుర్తు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైనప్పటి నుంచి 2025 వరకు జరిగిన ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తేదీలను ఆధారాలుగా చూపెట్టింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్ చెక్' విభాగం అధికారిక సోషల్? మీడియా 'ఎక్స్'లో పోస్టు చేసింది. తాజాగా ఈనెల 12న ఫలితాల ప్రకటన ఉంటుందని అధికారికంగా ప్రకటించింది. పది ఫలితాలు కూడా : ఇంటర్ ఫలితాల అనంతరం పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం కూడా లక్షల మంది విద్యార్థులు ఎదురు చూస్తుంటారు.

## కేసీఆర్, టి.జీవన్ రెడ్డి భేటీ.. ఆసక్తికరంగా

# తెలంగాణ రాజకీయాలు

**సిద్దిపేట:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో వీరిద్దరూ సమావేశం అయ్యారు. దాదాపు ఐదు గంటలపాటు వీరి మధ్య తాజా రాజకీయ పరిణామాలపై చర్చ జరిగింది. ఈ భేటీతో కారు పార్టీలో టి. జీవన్ రెడ్డి జాయిన్ కావడం లాంఛనమైంది. సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని జీవన్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్టొబితే పీసీసీ అమలు చేస్తోందని విమర్శించారు. త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్ రెడ్డి చెప్పారు. పీసీసీ తప్పు చేసి ఆ నింద ఏఐసీసీ మీద వేస్తోందని మండిపడ్డారు. తనకు 14 సార్లు బి-ఫామ్ ఇచ్చారంటే అది తన



సమర్థత వల్లేనని.. తాను కంటెంట్ ఉన్న నాయకుడిని కాబట్టే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు జీవన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనంలో పయనిస్తోందని.. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి.. అని ప్రజల్లో చర్చ మొదలైందన్నారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో

# ట్రాఫిక్ ఆంక్షలు.

**హైదరాబాద్, ఏప్రిల్ 10:** మెహిదీపట్నం రైతుబజార్, బస్ స్టాప్ ప్రాంతంలో జరుగుతున్న స్కైవాక్ () నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ వారాంతంలో ట్రాఫిక్ మళ్లింపులను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వాహనల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ఆంక్షలు 10,11 ఏప్రిల్ అర్ధరాత్రి 12 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయి. మాసబ్ ట్యాంక్, ఎన్ఎండిసి, ఎస్.డి కంటి ఆసుపత్రి వైపు నుంచి రేతిబౌలి-నానల్ నగర్ వైపు వెళ్లే వాహనాలను అజీజియా మసీదు వద్ద గల పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్




నెం. 2,3 వద్ద మళ్లిస్తారు. ప్రత్యామ్నాయ మార్గంగా మళ్లించిన వాహనాలు మెరాజ్ కేఫ్ వద్ద కుడి వైపునకు తిరిగి, మెహిదీపట్నం పిల్లర్ నెం. 15 వద్ద తిరిగి ప్రధాన మార్గంలోకి చేరుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు నగరవాసులకు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్ పలు సూచనలు చేశారు.

# కూకట్పల్లి జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను సత్కరించిన

**- మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బాదేపల్లి నరేష్ గౌడ్**



**మన మహా త్రి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గ జనసేన నాయకులు బాదేపల్లి నరేష్ గౌడ్ హైదరాబాద్ కూకట్ పల్లి లో జనసేనపార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి మరియు అదేవిధంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో కీలక పాత్ర పోషించి డెవలపర్లకు ప్రభుత్వనికి మధ్య మధ్యవర్తిగా పనిచేస్తూ ఇండస్ట్రీ అభివృద్ధికి కృషి చేస్తున్న నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నారెడ్కో.తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా శ్రీ ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ఎన్నికైన సందర్భంగా వారిని శాలువ తో సత్కరించడం జరిగింది మరియు అనంత రామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీలను ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. బి కొండయ్య.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా పోటీలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి కొండయ్య ప్రారంభించడం జరిగింది. భారతదేశంలోని అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో ఈ యొక్క క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలని ఉద్దేశంతోనే ఈ యొక్క క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ. వెంకటేష్ ,మున్సిపల్ ఫోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవర్ ఇంటి నరసింహారెడ్డి కల్లూరు నాగప్ప , కురువ హనుమంతు , కావలి వెంకటేష్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పీకే నరసింహ , కౌన్సిలర్ టపా కృష్ణ ,మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జయానంద రెడ్డి నల్లెనరసప్ప నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్ టప్పు అశోక్ అశోక్ గౌడ్ మాజీ కౌన్సిలర్ నరసింహ పట్టణ నాయకులు విద్యాసాగర్ రాజశేఖర్ ,ఆంజనేయులు , మహదేవ్ రాకేష్ , శ్రీధర్ , బ్యాటరీ రాజు చందాపూర్ రాము , కొండయ్య , నాగరాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కోల్పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో 23 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ.

**- మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.**




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండలం కోల్పూర్. గ్రామం.మంత్రి వాకిటి శ్రీహరి.ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల పోస్టింగ్ లు లబ్ధిదారులకు పంపిణీ చేసిన అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాగనూరు మండలం కోల్పూర్.గ్రామంలో శుక్రవారం. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ముద్దు రాములు, పంచాయతీ సెక్రటరీ భాస్కర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరామరెడ్డి, ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతుల. రాము గ్రామ వార్డు సభ్యులు 23 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన వారిలో ఉన్నారు. సర్పంచ్ ముద్ర రాములు మాట్లాడుతూ మంత్రి వాకిటి.శ్రీహరి మా ఊరి మీద ఎంతో ప్రేమతో మాకు అడిగిన ఇల్లు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం.

**- ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో**
**- 35 మంది పట్టాల ప్రదానం**
**- నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ.**







**సంగారెడ్డి, ఏప్రిల్ 10,మన మహతి న్యూస్** :కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది.ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు.

క్షేత్రస్థాయి పరిపాలన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, భారతదేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు, జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారీ రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'జన విశ్వాస్' (ప్రజా విశ్వాసం)కు ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతులను పెంచడానికి, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం, వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమాణాలతో భారతదేశ వ్యవసాయ, పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు.

బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోవిడ్-19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో, పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ అమితాబ్ ను పరిచయం చేశారు.

గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు విద్యార్థి ప్రతినిధి సెహజానా కాంట్రాక్టర్ తో ప్రమాణ స్వీకారం ప్రతిని అందించి, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు, విద్యా నైపుణ్యాన్ని గుర్తించే మెరిట్ పతకాలను ప్రదానం చేశారు. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ లో మొదటి ర్యాంకు సాధించిన అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన బంగారు పతకం ఇచ్చి సత్కరించారు. ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను సిమ్రాన్ కౌర్ డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. యనమండ్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు.



రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కడ్జు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు.

పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

# హోరెత్తిన విద్యుత్ ఆర్టిసన్ల సమ్మె.. మూడవ రోజుకు చేరిన నిరసనలు!

**- కీసర డివిజన్ కార్యాలయం ముందు బైఠాయించిన కార్మికులు**
**- సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్**
**- న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం**









**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, ఏప్రిల్ 10**

తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కీసర డివిజన్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్ ముందు ఆర్టిసన్ కార్మికులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ సంస్థల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తమ పట్ల ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని కార్మికులు నినదించారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

సమ్మె సందర్భంగా జేఏసీ నాయకులు తమ ప్రధాన డిమాండ్లను **అధికారుల దృష్టికి తీసుకెళ్లారు:**

కన్వెన్షన్ ఒ సర్వీస్ రూల్స్: ఆర్టిసన్ కార్మికులందరికీ వెంటనే కన్వెన్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్టిసన్ల గుర్తింపు: 2016 డిసెంబర్ 4కు ముందు అన్ని అర్హతలు ఉండి, ఇప్పటివరకు గుర్తింపు పొందని కార్మికులను తక్షణమే ఆర్టిసన్లుగా గుర్తించాలి. అన్-మాన్ కార్మికులకు ఊరట: ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న అన్-మాన్ కార్మికులను ఆర్టిసన్లుగా పరిగణించాలి.

పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనం: ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థలను నమ్ముకున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లిస్తూ, నెలకు 30 రోజుల పని దినాలను కల్పించాలి.

**పట్టువీడని కార్మికులు:**

ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ జహంగీర్, కన్వీనర్ చాగంటి సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మెను ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా కార్మికులు చేస్తున్న ఈ పోరాటానికి విద్యుత్ సంఘాలు మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో-చైర్మన్ శిఖ ఆంజనేయులు, కో-కన్వీనర్ కాలే రామస్వామి, నాయకులు రేవంత్, అమర్, చుక్కయ్య, రమేష్, నవకాంత్, సంతోష్, యాదయ్య, బాబు, రంజిత్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, పరుశురాం, వి, శ్రీనివాస్పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజవర్గంలో ఉన్నటువంటి ముఖ్య సమస్యలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కలిసిన

**శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!**

**మన మహతి ప్రతినిధి భ్రమరాంబ విజయవాడ న్యూస్,ఏప్రిల్.11**



విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో తిరువూరు నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి ముఖ్య సమస్యపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ను మర్యాదపూర్వకంగా కలిసినా తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న కొన్ని భూములు 22-ఏ.జాబితాలో ఉండటం వల్ల ప్రజలు కొనుగోలు,విక్రయాలు, రిజిస్ట్రేషన్ వంటి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఆ భూములను 22- ఏ.నుంచి తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుఈ సందర్భంగా శాసనసభ్యులు వారు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్య వల్ల సాధారణ ప్రజలు ఆర్థికంగా మరియు చట్టపరంగా ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కి తెలిపారు. తిరువూరు పట్టణ టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని,ప్రజల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆస్తులపై ఉన్న ఇబ్బందులు గురించి వారు తెలియజేసారు.జిల్లా కలెక్టర్ సమస్యను సానుకూలంగా పరిగణించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటానని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ పాల్గొన్నారు.

# గోధుమకుంటలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**- జలమండలి కేసు నమోదు చేసినా ఆగని పనులు**
**- అధికారుల తీరుపై మాజీ వార్డు మెంబర్ పుట్ట బాలరాజ్ గౌడ్ ధ్వజం**








**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఏప్రిల్ 10** ఘట్కేసర్ సర్కిల్ నాగారం మున్సిపల్ పరిధిలోని గోధుమకుంటలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానిక గోల్కొండ మాజీ ఒకటవ వార్డు మెంబర్ పుట్ట బాలరాజ్ గౌడ్ ఆరోపించారు. సర్వే నెంబర్ 101లో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా సాగుతున్న నిర్మాణాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

నిబంధనలు బేఖాతరు:

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలోనే సర్వే నెంబర్ 101 పై జలమండలి అధికారులు కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. న్యాయపరమైన చిక్కులు, అధికారుల హెచ్చరికలు ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు ఏమాత్రం భయం లేకుండా పనులు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ నిర్మాణాల వెనుక అధికారుల పరోక్ష సహకారం ఉందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.తక్షణమే చర్యలు తీసుకోవాలి:

విలువైన ప్రభుత్వ భూములు లేదా వివాదాస్పద స్థలాల్లో వెలుస్తున్న ఈ అక్రమ కట్టడాలను సంబంధిత మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే అడ్డుకోవాలని బాలరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్ట వాహనం స్వాధీనం.

**- టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట.జిల్లా** శుక్రవారం. తెల్లవారుజామున నారాయణపేట పట్టణంలోని యాద్గిర్ రోడ్డు, బైరం కొండ గ్రామ సమీపంలో టాస్క్ ఫోర్స్ మరియు నారాయణపేట పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించాగా ఈ సందర్భంగా పి.డి.ఎస్ పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.పట్టుబడిన వాహనం టీ ఎస్ 06 యూ డి 0828.అశోక్ లే లాండ్ వాహనం నుండి మొత్తం 50 బియ్యం సంచులు, సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యం, వాహన యజమాని వెంకటేష్, నివాసం నర్సాపూర్ గ్రామం, దామరగిద్ద మండలం అని తెలిపారు. డి.టి కాలప్ప పంచనామ అనంతరం వెంకటేష్ పై నారాయణపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# పనిచేసే చోట వేధిస్తే సమాచారం ఇవ్వండి షీ టీమ్ పోలీసులు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట.జిల్లా** ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఏస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనిచేసే చోట మహిళలను ఎవరైనా వేధించినా, శారీరకంగా లేదా మానసికంగా ఇబ్బందులకు గురిచేసినా, అలాగే సోషల్ మీడియా ద్వారా హరాస్మెంట్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు చేనప్ప, బాలరాజు మాట్లాడుతూ... మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఉద్యోగ స్థలంలో మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ను సంప్రదించాలని సూచించారు. బాధితులు నేరుగా 8712670398 నంబర్కు సమాచారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు. అలాగే, మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఏ చిన్న సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి గోప్యతతో పాటు పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవితతో పాటు అంగన్వాడీ టీచర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మక్తల్ ఇటుక మాఫియాపై మహా పోరాటం



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నాయనపేట జిల్లా.మఖ్తల్** నియోజకవర్గంలో ఇటుక మాఫియా అరాచకం అధికారుల మౌనం వెనుక రాజకీయ నేతల వాటాలు! వాకిటి అంజనేయులు ముదిరాజ్ ధ్వజమెత్తు. మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న అక్రమ ఇటుక బట్టీల దందాపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి" అని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ అక్రమార్కుల తీరును ఎండగట్టారు. నేషనల్ హైవే రోడ్డు ఫేస్‌లోనే రోడ్ పేస్ బట్టీలు పెట్టి నిబంధనలకు విరుద్ధంగా పొగను వదులుతున్నారు. దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులకు కనిపిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు అందుతున్నాయని ఆరోపించారు. నివాస ప్రాంతాల మధ్య, కులాల మధ్య ఈ బట్టీలను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆ బట్టీల నుండి వచ్చే తీవ్రమైన 'గాటు' వల్ల ఊపిరి అందక ప్రజలు నరకం చూస్తున్నారు. ముఖ్యంగా ఈ ఎండాకాలంలో ఆ వేడికి తోడు విషవాయువులు తోడవ్వడంతో జనం అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక సర్వే నంబర్‌లో ఒక్క బట్టీకే అనుమతి ఉంటే, రాజకీయ పలుకుబడితో ఒకే యజమాని రెండు మూడు బట్టీలను నడుపుతున్నాడు. ఇది ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా, భూగర్భ జలాలను తోడేయడమే. వెంటనే అనుమతి లేని బట్టీల విద్యుత్ కనెక్షన్లు కట్ చేయాలి. త్వరలో చెరువుల మట్టి దోపిడీ రాత్రి పగలు తేడా లేకుండా చెరువుల నుండి వండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తూ ఇటుక మాఫియా చెరువులను గుల్ల చేస్తోంది. ఈ ఎండాకాలంలో భూమిని ఎడారిగా మార్చే ఈ ప్రయత్నాన్ని బీసీ సంఘం సహించదు. కార్మికులపై ఆధునిక బానిసత్వం, బట్టీల వద్ద పనిచేసే కార్మికులకు కనీస గృహ వసతి, మరుగుదొడ్లు, తాగునీరు లేవు. వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు లేక బాలకార్మికులుగా మారుతున్నారు. లేబర్ అధికారులు కమీషన్ల కోసం కార్మిక చట్టాలను గాలికొదిలేశారు. ఆర్టిఐ. సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు, ఈ అక్రమాలపై సమాచార హక్కు చట్టం ఆర్టిఐ.ద్వారా దరఖాస్తు చేస్తే, తహశీల్దార్ కార్యాలయం 45 రోజులైనా సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. అక్రమాల్లో రెవెన్యూ అధికారుల భాగస్వామ్యం ఉంది కాబట్టే సమాచారాన్ని తొక్కిపెడుతున్నారు. డిమాండ్ చేస్తూ, అన్ని రాజకీయ పార్టీల నేతలు వాటాలు పంచుకుని ఈ దందాను నడిపిస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ బట్టీలను సీజ్ చేయాలి. 48 గంటల్లోగా చర్యలు తీసుకోకపోతే, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి హైవేపై రాస్తారోకో చేపడతాం. అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం.

# సంగారెడ్డి -- సదాశివపేట విద్యాసంస్థల అభివృద్ధిపై కీలక సమీక్ష.





**సంగారెడ్డి, ఏప్రిల్ 10,మన మహతి న్యూస్ :**సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల సమగ్ర అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా, శుక్రవారం డిఆర్వో పాండు సమక్షంలో ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో బాలికల, బాలుర హై స్కూల్స్, మహిళా, బాయ్స్ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కాలేజీలకు అదనపు తరగతి గదులు, స్వంత భవనాల నిర్మాణం, అలాగే ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్ల కోసం కొత్త భవనాల అవసరంపై చర్చ జరిగింది.అధికారులు ఈనెల 25వ తేదీ వరకు ప్రతీ విద్యాసంస్థకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని జగ్గారెడ్డి, నిర్మల ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాటు సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించారు.సమావేశంలో తారా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బాయ్స్ హై స్కూల్ వంటి ముఖ్య విద్యాసంస్థల్లో అదనపు గదులు, హాస్టల్ వసతి, టాయిలెట్స్, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది."విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని దృష్టిలో ఉంచుకుని, ముందుగానే మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి" అని జగ్గారెడ్డి సూచించారు. నిధుల విషయంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని, విద్యార్థుల అభివృద్ధే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వద్ద నిధుల కోసం అభ్యర్థించి, సిఎస్ఆర్ నిధులు కూడా ఎక్కువగా తెప్పించేందుకు ఆయన పరిశ్రమ ప్రతినిధులతో సంప్రదించారు.ఈనెల 25న మరోసారి సమావేశమై, ప్రతిపాదనలపై చర్చించి, త్వరగా నిధులు మంజూరు చేయించనున్నట్లు జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు.

# ఐఐటీ హైదరాబాద్‌కు గౌరవ సలహాదారుగా డా. జి. సతీష్ రెడ్డి నియామకం.



**సంగారెడ్డి , ఏప్రిల్ 10,మన మహతి న్యూస్** : ప్రముఖ శాస్త్రవేత్త డా. జి. సతీష్ రెడ్డి ను భారతీయ సాంకేతిక సంస్థ హైదరాబాద్ (IITH) గౌరవ సలహాదారు (R&D)గా నియమించింది. ఈ నిర్ణయం సంస్థలో పరిశోధన ్ అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో కీలక మైలురాయిగా భావిస్తున్నారు.ఈ నియామకం ద్వారా బహుళ సంస్థల మధ్య సహకారం పెంపొందించడం, పరిశ్రమలతో అనుసంధానాన్ని బలపరచడం, ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్‌ను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలను సాధించేందుకు ఐఐటీ హైదరాబాద్ ముందడుగు వేసింది. ముఖ్యంగా రక్షణ, ఏరోస్పేస్, డీప్–టెక్ రంగాల్లో ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో డా. సతీష్ రెడ్డి మార్గదర్శకత్వం కీలకంగా ఉండనుంది.డా. సతీష్ రెడ్డి భారత రక్షణ పరిశోధన రంగంలో విశిష్ట సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (ఆ=ఆూ) మాజీ చైర్మన్‌గా, అలాగే రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన జాతీయ భద్రతా సలహా మండలి సభ్యునిగా, అలాగే ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా డా. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, "ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి పనిచేయడం నాకు గౌరవంగా ఉంది. పరిశోధన రంగంలో నూతన శిఖరాలను అధిరోహిస్తూ, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆశిస్తున్నాను" అన్నారు.ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, "డా. సతీష్ రెడ్డి గారి అనుభవం, దూరదృష్టి మా సంస్థకు గొప్ప బలం. ఆయన మార్గదర్శకత్వం ద్వారా పరిశ్రమలతో భాగస్వామ్యాలు పెరుగుతూ, జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణమైన పరిశోధనలు వేగవంతం అవుతాయి" అని తెలిపారు.ఈ నియామకం ద్వారా రక్షణ, ఏరోస్పేస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ మరియు డీప్–టెక్ రంగాల్లో ఐఐటీ హైదరాబాద్ సామర్థ్యాలు మరింత విస్తరించనున్నాయి. దేశానికి అవసరమైన సాంకేతిక స్వావలంబన సాధనలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది.ఐఐటీ హైదరాబాద్ విశిష్టతలు:2008లో స్థాపించబడిన ఐఐటీ హైదరాబాద్, తక్కువ కాలంలోనే విద్య, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో ప్రముఖ స్థానం సంపాదించింది. చీ×=ఖీ–2025లో ఇంజినీరింగ్ విభాగంలో 7వ స్థానం, ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానం సాధించింది. ఘీ వరల్డ్ ర్యాంకింగ్స్ 2026లో గ్లోబల్ స్థాయిలో 664వ స్థానంలో నిలిచింది.సంస్థలో 340కి పైగా ఫ్యాకల్టీ, 5,700కు పైగా విద్యార్థులు ఉన్నారు. వేలాది పరిశోధన ప్రాజెక్టులు, వందలాది పేటెంట్లు, స్టార్ట్–అప్స్ ద్వారా ఐఐటీ హైదరాబాద్ దేశంలో ప్రముఖ పరిశోధన కేంద్రంగా ఎదుగుతోంది.ముగింపు:డా. జి. సతీష్ రెడ్డి నియామకం ద్వారా ఐఐటీ హైదరాబాద్ పరిశోధన రంగంలో కొత్త దిశగా అడుగులు వేస్తూ, భారతదేశాన్ని సాంకేతికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లే లక్ష్యాన్ని మరింత బలపరచింది.

## పేద ప్రజల కన్నీళ్లు గోసఆవేదన అర్థ నాదాలుకాంగ్రెస్ పార్టీ కి శాపంగా మారుతోంది.

**ములుగు జిల్లా ఏప్రిల్ 10 మహతి న్యూస్ ప్రతినిధి:-**



ములుగు జిల్లా నార్లా పూర్ తండ గ్రామస్తులు ఎంతో ఆవేదనతో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద ప్రజలకు శాపంగా మారాయనీ వారు చెప్పిన మాటలు విని దేవానాయక్ ను కంట తడి పెట్టించాయని తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎదోవెలుగ బొడిచిందని కాదు అంటూనే తమ ఆవేదనను వ్యక్తం చేశారు పేద ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల ఇల్లు భూములు లాక్కొని వారికి నిలువ నీడ లేకుండా గోస పంచుకుంటున్నారు పేదల కన్నీళ్లు శాపాలు తగిలి నాశనమై పోయే రోజు తప్పకుండా వస్తుందని గ్రామస్తులు శపించారు అధికారం ఉన్నదని పేదలను గోసపెట్టుకోవడం సరికాదని తెలిపారు ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఎంతోమంది పాలన చేశారు జయలలిత లాంటి పాలకులు స్వంత మనిషి చేతిలో కుక్క చావు చచ్చారు వేల ఎకరాల భూములు బంగళాలు బంగారం వెండి ఆస్తులు అంతస్తులు అహంకారం అడుగంటి పోయింది పరుల పాలైన విషయం అందరికి తెలిసిందే అదే గతిని వీరు అనుభవిస్తారని దేవా నాయక్ జోస్యం తెలిపారు పేద ప్రజలపై చూపిస్తున్న వివక్ష కు గుణ పాఠం తప్పకుండా చూపెడుతారని ఆయన తెలిపారు...

## కొమ్మల శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్....



**వరంగల్ జిల్లా ఏప్రిల్ 10 మన మహతి న్యూస్ ప్రతినిధి:-**
వరంగల్ జిల్లా కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ , పోరిక వనిత రవి నాథ్, ధరణి,భూక్య సరిత విక్రమ్ సింగ్, భూక్య మౌనిక (మంగ) మురళి నాయక్, చైతన్య రాథోడ్, జరుపుల రాధిక బాలు నాయక్, నునావత్ మానస రవి నాయక్, మొదలైన వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, సహకరించిన దేవాలయం నిర్వాహకులకు మరియు బానోతు రఘువీర్ సర్పంచ్, కు రేవంత్, మరియు పూజారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాజు నాయక్....

## తిరువూరు తంగళ్ళబీడు అక్రమ గుడి నిర్మాణ ఫిర్యాదు పై - తప్పుడు ఆరోపణలు చూపిస్తున్న క్రింది అధికారులు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్ 11**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తిరువూరు నగర పంచాయతీలో గల తంగేళ్ల బీడు ఏరియాలో జరుగుతున్న గుడి అక్రమ నిర్మాణం ఫిర్యాదు పై లోకల్ క్రింది అధికారులు డివిజనల్ అధికారులకు అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు మెహర్ బాబా ఆరోపించారు.

ఆ తంగేళ్ల బీడు ఏరియా లో అది కామన్ సైట్ అని నగర పంచాయతీ అధికారులు చెబుతున్నారు అని మండల రెవెన్యూ అధికారి ఫిర్యాదుదారుడైన సామాజిక వేత మెహర్ బాబాతో తెలిపి ఉన్నారు.

అది కామన్ సైట్ కాదు దానిలో గతంలోనే గుడి నిర్మాణం లేదు అని ప్రతిపక్ష ప్రజాపక్ష సామాజికవేత్త మెహర్ బాబా ఆరోపించారు. తక్షణమే ఆ ఏరియాలో ఉన్న ఆ అక్రమ గుడి నిర్మాణం పై తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారు తక్షణమే ఆ సైట్ మీదకు వచ్చి ఎంక్వేరి జరపాలని ఆ సమయంలో.ఆ ఏరియాలో ఉంటున్న తిరువూరు పట్టణంలో ఉన్న కొందరి సామాజిక వేతలను అన్ని వర్గాల,అన్ని కులాల,అన్ని మతాల,అన్ని పార్టీల వారి సమక్షంలో బహిరంగ విచారణ జరపాలని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త,మెహర్ బాబా రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని ప్రకటన ద్వారా కోరారు.

# శేరిలింగంపల్లి జోన్ డి సి గా ఎస్లావత్ సేవ నాయక్

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 10**
శేరిలింగంపల్లి: జోన్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సేవ ఎస్లావత్ నాయక్ ని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ సేవ ఎస్లావత్ నాయక్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గోపనపల్లి తండాలో ఉన్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌కు సంబంధించి బోర్‌వెల్, కిచెన్, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ నిర్మాణ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఖాజాగూడలోని చెత్త డంప్ యార్డ్ కారణంగా స్థానిక ప్రజలు అనారోగ్య సమస్యలు, దోమల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆ డంప్ యార్డ్‌ను తొలగించి ప్రత్యామ్నాయ స్థలంలో సమగ్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి యువతకు క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని, వారిలో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంత నాయక్, సీనియర్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై దండయాత్ర.. దమ్మాయిగూడలో మున్సిపల్ సిబ్బంది భారీ ర్యాలీ!

**'99 రోజుల ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి అవగాహన**

**నిల్వ నీరు ఉంచొద్దు.. వ్యాధులను కొని తెచ్చుకోవద్దు: అధికారుల హెచ్చరిక**






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ, ఏప్రిల్ 10**
మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో దమ్మాయిగూడ డివిజన్ పరిధిలో దోమల నివారణే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం కదిలింది. '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం ఎంటమాలజీ మరియు శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.హోరెత్తిన బైక్ ర్యాలీ -- నినాదాలతో చైతన్యం:దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు దమ్మాయిగూడ ఎక్స్ రోడ్డు నుండి పి.ఎస్. రావు నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది వినూత్న నినాదాలతో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను పరిశీలించి, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
అధికారుల పర్యవేక్షణ:మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నివాస ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు, డ్రైనేజీల వద్ద దోమల నివారణ మందులను స్ప్రే చేయించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలు తమ ఇళ్ల వద్ద పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో డి.ఇ సంతోష్, ఏ.ఇలు అనిల్, భాస్కర్, తిరుపతి రాజు, శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్‌తో పాటు ఎంటమాలజీ మరియు శానిటేషన్ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఘట్‌కేసర్‌లో యోగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని, యోగా ప్రదర్శనలు చేశారు. అనంతరం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి "ఈట్ రైట్ వాక్" ర్యాలీని ప్రారంభించారు.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ ఏప్రిల్ 10 ప్రతినిధి:-**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా, ప్రజలలో నివారణాత్మక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి మరియు యోగా--ఆయుష్ సమన్వయాన్ని ప్రోత్సహించడానికి, ఈరోజు ఉదయం 7:00 గంటలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఘట్‌కేసర్‌లో యోగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని, యోగా ప్రదర్శనలు చేశారు. అనంతరం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి "ఈట్ రైట్ వాక్" ర్యాలీని ప్రారంభించారు. ఆహార భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, ఆహార సంబంధిత వ్యాధులను నివారించడం మరియు సురక్షిత పోషకాహార అలవాట్లను ప్రోత్సహించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో మెడికల్ మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సత్యవతి , జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డా. చంద్రకళ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. కౌశిక్ , డా. జంగయ్య , ఘట్‌కేసర్ జీ. ఏ. డి ఎస్ ఎమ్ ఓ ,డా.ఎ. శ్రీవల్లి గారు, డీపీఎం,యోగా ఇన్‌స్ట్రక్టర్ శ్రీధర్ మరియు వారి బృందం పాల్గొన్నారు.తదుపరి.., అంతాయపల్లి ఐడిఒసి సమావేశ మందిరంలో ఫోస్టాక్ (ఫాస్టాక్ ) శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐ .ఏ .ఎస్ ., అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అధ్యక్షత వహించారు.ఈ శిక్షణలో బీసీ , ఏసి ,ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటకారులు, మధ్యాహ్న భోజన పథకం వంటకారులు మరియు ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ పాల్గొన్న వారితో ప్రత్యక్షంగా మాట్లాడి, ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ధర్మేంద్ర పాల, డిజిగ్నేటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మరియు పి. నిలీషా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పాల్గొన్నారు....






# 500 బోరుబావులు, మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్ :**500 బోరుబావులు, మేడిగడ్డ వద్ద బేస్ క్యా ంప్.. కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టి, తిరిగి వినియోగంలోకి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిఫార్సులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆయన అధికారు లకు సీఎం సూచించారు. సాధ్యమైనంత త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. గురువారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.మరమ్మతు పనుల కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని.. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సంబంధిత అన్ని ఏజెన్సీలను అప్రమత్తంగా చేయాలని.. పనుల వేగం



పెంచాలని సీఎం సూచించారు.సెంట్రల్ వాటర్ అండర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆ ర్ఎస్) పర్యవేక్షణలో జరుగుతోన్న టెస్టులు, నమూనాల సేకరణను వర్షాకాలం రావడానికి ముందే పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. జలవనరుల విభాగం, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీ నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టెంట్లతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పనుల్లోని ప్రతి అంశంలో కేంద్ర జలవనరుల సంఘం సభ్యులను భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు.

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్లు మాత్రమే కాకుండా 1.6 కిలోమీటర్ల పొడవైన బ్యారేజీ మొత్తాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఇంజినీర్లు ముఖ్యమంత్రికి తెలిపారు. మేడిగడ్డ వద్ద 500 బోరుబావులు తవ్వాలని.. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేసి, పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. రిపేర్లకు సంబంధించిన డిజైన్లు సిద్ధం చేయాలని ఇంజినీర్లకు సూచించిన ముఖ్యమంత్రి.. పనుల సమగ్ర షెడ్యూల్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పనుల్లో జాప్యాన్ని సహించబోమన్న సీఎం.. మరమ్మతు పనులకు నిధుల కొరత ఏమాత్రం ఉండబోదన్నారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సీం సూచించారు. మరమ్మతు పనులు మొదలైన తర్వాత తాను స్వయంగా అక్కడికి వచ్చి పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తానన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించిన ఎమ్మెల్యేలు

2023 అక్టోబర్లో కుంగిన మేడిగడ్డ బ్యారేజీ..కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్‌లో పిల్లర్లు 2023 అక్టోబర్‌లో కుంగిపోయాయి. దీంతో అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మేడిగడ్డతోపాటు అన్నారం , సుందిళ్ల బ్యారేజీల్లోనూ పగుళ్లు, లీకేజీలు కనిపించాయి. దీంతో భద్రతా కారణాలతో ఈ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడం లేదు. ఫలితంగా ఎత్తిపోతల ప్రక్రియ సైతం నిలిచిపోయింది. రుణాలు తెచ్చి మరీ భారీ వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు గత రెండున్నరేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయంగా విమర్శలు, ప్రతి విమర్శలు సైతం చోటు చేసుకున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ అత్యంనల మేరకు మరమ్మతు పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని 2026 జనవరిలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సూచించింది.

# తెలంగాణ పోలీసులకు లొంగిపోయిన పీఎల్జీఏ డిప్యూటీ కమాండర్

**హైదరాబాద్:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మట్నత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపో తున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా ను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే ౹ా+ూ కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా నేడు లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి.గెరిల్లా ఆర్మీ ఇక లేదు: డీజీపీఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇవాళ మట్నత్తం 42



మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో ౹ా+ూ బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన ప్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్–ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.

# పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే లీగల్ నోటీసులు ఇస్తాం

**భద్రాద్రి కొత్తగూడెం:** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్



లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో మరో సైబర్ టవర్ – రూ.200 కోట్లతో ఐదెకరాల్లో నిర్మాణం

**హైదరాబాద్ :**హైదరాబాద్ అనగానే చార్మినార్, గోల్కొండ కోట, పెద్ద పెద్ద ఆకాశ హర్మ్యాలు, బిర్లా టెంపుల్, హైటెక్ సిటీలోని సైబర్ టవర్ గుర్తొస్తుంది. హైటెక్ హంగులతో త్వరలో మరో సైబర్ టవర్ హైదరాబాద్ నగరంలో నిర్మాణం కాబోతుంది. కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కోసం ఆ భవన సముదాయాన్ని నిర్మించబోతున్నారు. అందుకు కైత్లాపూర్‌లోని ఐదెకరాల భూమిని సీఎంసీ ఇప్పటికే ఎంపిక చేసింది. ప్రస్తుతం ఇంజినీర్లు భవన నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను రూపొందిస్తున్నారు. తుది డిజైన్లు ఖరారవగానే ప్రభుత్వానికి చూపించి, ఆమోదం తీసుకుంటామని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు.3 జోన్లు 16 సర్కిళ్లు : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మణికొండ, నార్సింగి, శేరిలింగంపల్లి, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, తెల్లాపూర్, పటాన్‌చెరు, కొల్లూరు, అమీన్‌పూర్, కూకట్‌పల్లి, నిజాంపేట్, దుండిగల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, కొంపల్లి, మేడ్చల్ వంటి అత్యంత ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. మూడు జోన్లు, 16 సర్కిళ్లతో



ఏర్పాటైన సీఎంసీకి పూర్తిస్థాయిలో ప్రధాన కార్యాలయం నిర్మించాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ప్రస్తుతం హైటెక్స్‌లోని న్యాక్ భవన సముదాయంలో సీఎంసీ కమిషనర్ కార్యాలయం నడుస్తుండగా నూతన భవన నిర్మాణానికి కమిషనర్ సృజన వేగవంతంగా చర్యలు ముమ్మరం చేశారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి నిపుణులైన ఇంజినీర్లు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు.ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవనం : ఔటర్ రింగ్ రోడ్డు పరిధిని రాష్ట్ర ప్రభుత్వం క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా పేర్కొంటూ జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించింది. నూతన పరిపాలన హద్దులతో జీహెచ్ఎంసీ, సీఎంసీ (సైబరాబా ద్ నగర పాలక సంస్థ), ఎంఎంసీ (మల్కాజిగిరి నగరపాలక సంస్థ)లను ఏర్పాటు చేశారు. మూడు కార్పొరేషన్ల హద్దులతో జలవండలి, పోలీసు కమిషనరేట్ల పునర్ వ్యవస్థీకరణ సైతం జరిగింది. విద్యుత్తుశాఖ, రెవెన్యూశాఖ హద్దులనూ పునర్ వ్యవస్థీకరించాలనే ఆలోచన మాత్రం ఇప్పటికీ ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది.8 అరుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సీఎంసీ కార్యాలయం, కమాండ్ కంట్రోల్ సెంట్రల్, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం, విద్యుత్తు, రెవెన్యూ శాఖలకూ ఈ భవనంలో గదుల కేటాయింపు ఉంటుందని ఓ కీలక అధికారి చెబుతున్నారు. ప్రజలకు అన్ని సేవలు ఒకే భవనంలో లభించాలన్న ఉద్దేశంతో సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.జీహెచ్?ఎంసీ చట్టం స్థానంలో కోర్? అర్బన్ : ఔటర్ రింగ్?రోడ్డు వరకు కోర్ అర్బన్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు వర్తించేలా జీహెచ్?ఎంసీ చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టం తయారు చేయాలని గతంలో సీఎం రేవంత్? రెడ్డి పురపాలక శాఖ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అనుమతులు, ఫీజులు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టం ఆధారంగానే ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ పరిధిలో పనులు ఉంటాయని తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో పారిశుద్ధ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి, అక్కడ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆ తర్వాత నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మూడు కార్పొరేషన్లు కలిపి 300 డివిజన్లు, మూడు జోన్లు, 16 సర్కిళ్లతో ఏర్పాటయ్యాయి.

# జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలన.. కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10:** జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు.2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన



తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపో వడం అవినీతికి దారితీస్తోందని ఆరోపి ంచారు.నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపా యలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైం దో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని విమర్శించారు. పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్లు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యా నించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు.ఈ నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపా రు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపో యారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరు తున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురు ష అహం కారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయ న్ను ఎప్పుడోమర్చిపోయారనికవిత వ్యాఖ్యానించారు.

# కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ.

**సిద్దిపేట :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ( ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ( శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్,



గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# ముప్పారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిడమనూరు, ఏప్రిల్ 10 :** ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య, ఏపీఎం నరహరి, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, ఆలంపల్లి మైసయ్య, కంచి పాపయ్య, గుదెగోపు లక్ష్మారెడ్డి, భాస్కరి నారాయణ, సీసీలు నరసింహ చారి, తంగమణి పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌పై ఎన్ఎంసీ పోర్టల్‌లో కంప్లైంట్ – వెంటనే యాక్షన్

**వరంగల్ :**కాకతీయ వైద్య కళాశాల కేఎంసీలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరంమెడికోలను ర్యాగింగ్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం ఏడుగురిని తృతీయ సంవత్సరం విద్యార్థులను ఆరునెలల పాటు సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ సంధ్య ఆదేశాలిచ్చారు. కోర్సు పూర్తయ్యే వరకు వసతిగృహంలో ఉండటానికి వీల్లేదని తేల్చి చెపారు. థర్డ్, సెకండ ఇయం విద్యార్థులకు పది రోజుల క్రితం గొడవ జరిగింది. ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నాయి. మరుసటి రోజు జూనియర్స్‌తమ వాట్సప్ గ్రూపులో సీనియర్ల తీరుపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై సీనియర్లకు ఆగ్రహం తెప్పించింది.వీడియోతో సహా ఫిర్యాదు : కొంత మంది సీనియర్లు వసతిగృహం భవనంపైకి జూనియర్లను పిలిపించి వాట్సప్? పోస్టులపై ప్రశ్నించారు. మోకాళ్లపై కూర్చోబెట్టి




తప్పయిందని, ఇక మీదట ఇలా చేయబోమని క్షమాపణ చెప్పించుకున్నారు. ఇలా వారిని రకరకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. ఇవన్నీ దృశ్యాలు జూనియర్లు క్లియర్‌గా మొబైల్లో వీడియో రికార్డు చేశారు. ఆ తర్వాత దాన్ని జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) ఫిర్యాదుల పోర్టల్‌కు పంపించారు. దీనిపై ఎన్ఎంసీ అధికారులు స్పందించి డీఎంఈకి లేఖ రాశారు.ఏడుగురి విద్యార్థులపై చర్యలు : ఈ నేపథ్యంలో డీఎంఈ కేఎంసీ ప్రిన్సిపల్‌కు సమాచారం అందించి ఆమెను విచారణకు ఆదేశించారు. అప్పటి వరకు ఇక్కడి అధికారులకు ర్యాగింగ్ విషయం తెలియకపో వడం విశేషం. ఆ తర్వాత ర్యాగింగ్ నిరోధక కమిటీ ప్రతినిధులు రెండురోజులుగా విచారించి ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని వెల్లడించారు. ఈ ర్యాగింగ్‌లో ఏడుగురు విద్యార్థులపై తీసుకున్న చర్యలను ఎన్ఎంసీకి, డీఎంఈకి కేఎంసీ ప్రిన్సిపల్ సంధ్య పేర్కొన్నారు.వివరాలు గోప్యం, చర్యల్లో వేగం : మెడికల్ కాలేజ్ ర్యాగింగ్ ఘటనలను కట్టడి చేసేందుకు జాతీయ వైద్య మండలి ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్ ఫిర్యాదుల పరిషా విద్యార్థులు కళాశాలలో ఫిర్యాదు చేస్తే వారి పేరు బయటకు వస్తుందనే భయంతో కొన్ని సందర్భాల్లో మిన్నకుండి పోతున్నారు. పేర్కొన్నారు"మాకు యాంటీ ర్యాగింగ్ హెల్ప్ ద్వారా ఫిర్యాదు వచ్చింది. దానికి అనుగుణంగా వెంటనే యాక్షన్ తీసుకోవాలి. యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన ఆఫ్ యూజీసీ అంటారు. ఆ పోర్టల్‌ని విద్యార్థిని, విద్యార్థునిలు ఎలాంటి భయం లేకుండా ఉపయోగిం చుకోవచ్చు. కాలేజీ అధికారులకు చెబితే మా పేరు బయట పడుతుందని భయపడుతుంటారు అలాంటి వారి కోసం ఆ పోర్టల్ బాగా ఉపయోగపడుతుంది. ఈ ఫిర్యాదు గురించి మేము వెంటనే అలర్ట్ అయిపోయి కాలేజీకి సంబంధించిన ర్యాగింగ్ కమిటీ అందరం కూడా కూర్చొని చాలా క్లీయర్?గా విచారణ చేయాల్సి వచ్చింది. ఈ ర్యాగింగ్?లో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. వారి పేర్లు ఫిర్యాదులో వచ్చాయి. దానికి అనుగుణంగా ఆ ఏడుగురిని పిలిచి విచారణ చేయగా మాకు తెలిసింది ఏంటంటే ర్యాగింగ్ జరిగింది అని నిర్ధారణ అయింది. దాంతో వెంటనే మేము అలర్ట్? అయిపోయి ఎన్ఎమ్సీ రూల్స్ అనుగుణంగా వారికి పనిష్మెంట్ విధించడం జరిగింది"

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com